నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ఆదివారం, డిసెంబరు 08 2024
పేజీలు 8
గుంటూరు పల్నాడు

- నూనె ప్యాకెట్లు మాయం
- సివిల్ సప్లైస్ కార్యాలయంలో అవకతవకలకు పాల్పడుతున్న సిబ్బంది
- ఉన్నతాధికారితో సిబ్బంది ములాఖత్
- చౌక ధరల దుకాణానికి పంపకుండా ఉన్న 21 ఆయిల్ ప్యాకెట్లు ఎక్కడ?

# వినుకొండ సివిల్ సప్లై లో భారీ కుంభకోణం..!

**వినుకొండ మేజర్ న్యూస్:**
నియోజకవర్గంలో చౌక ధరల దుకాణాలకు సరుకులు సప్లై చేసే సివిల్ సప్లై కార్యాలయ సిబ్బంది అవతలకు పాల్పడుతున్నారు. పంపించాల్సిన మోతాదులో సరుకులు పంపకుండా కోతలు కోసి పంపించడంతోపాటు, ప్రశ్నించిన లబ్ధిదారులకు కనీస సమాధానం చెప్పకుండా నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నట్లు స్థానికులు వాపోతున్నారు. నిత్యవసరకులకు చలానాల కట్టి, డీలర్ల వద్దకు పంపించాల్సి ఉండగా, ప్రతినెల ఏదో ఒకటి తగ్గించి పంపించడంతోపాటు ,వాటిపై సమాధానం చెప్పే పరిస్థితిలో అధికారులు లేదంటే అతిశయోక్తి కాదు. ప్రతినెల అంగన్వాడీలకు పంపించే సరుకులలో, నిర్ణీత మోతాదుకు తక్కువగా పంపిస్తూ, ఆ మిగిలిన ప్యాకెట్లను సివిల్ సప్లై అధికారులు, సిబ్బంది చెరో సగం పంచుకుంటున్నట్లు సమా చారం. ఇందుకు నిదర్శనమే ఇటీవల కాలంలో, నియోజకవర్గం లోని బొల్లాపల్లి మండలంలో గల వెల్లటూరు, పేర్లపాడు గ్రామాలకు చెందిన అంగన్వాడి సెంటర్లకు పంపించిన సరుకు లే నిదర్శనంగా

వార్త 3 లో...





# తెనాలిలో ఎస్పీ ఆకస్మిక తనిఖీ

**తెనాలి, మేజర్ న్యూస్**
పట్టణంలోని పలు ప్రాంతాల్లో జిల్లా ఎస్పీసతీష్ కుమార్ ఆకస్మికంగా తనిఖీకి అన్లు నిర్వహించారు. మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశంలో పాల్గొనేందుకు తెనాలి వచ్చిన ఆయన పట్టణంలోని పలు ప్రాంతాల్లో పర్యటించారు.
తొలుత వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సమీపంలోని, టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కనున్న పోలీస్ క్వార్టర్స్ పరిశీలించారు. అక్కడి పరిస్థితిని డీఎస్పీ జనార్ధన రావు ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పట్టణంలోని పలు ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ సమస్యను ఆయన పరిశీలించారు. గాంధీ చౌక్, శివాజీ చౌక్ పలు ప్రాంతాలో పర్యాటించారు. కాలి నడకన ట్రాఫిక్

వార్త 3 లో...

# నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ ధ్యేయం

- కేంద్రమంత్రి పెమ్మసాని వెల్లడి
- విద్యార్థుల భవిష్యత్తుకు ఉపాధ్యాయ దిశా నిర్దేశకులు

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**
ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యాభోదన అందించటంతో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో ప్రభుత్వం పాఠశాలలో మెగా పెరెంట్స్, టీచర్స్ సమావేశంను ఏర్పాటు చేసిందని కేంద్ర గ్రామీణాభివృద్ధి మరియు కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు.

శనివారం మేడికొండూరు లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశంలో కేంద్ర గ్రామీణాభివృద్ధి కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్, జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి , తాడికొండ శాసనసభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు. మొదట పాఠశాలలో తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థుల తల్లిదండ్రులకు నిర్వహించిన టగ్ ఆఫ్ వార్ పోటీలను పరిశీలించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో కేంద్ర గ్రామీణాభివృద్ధి కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని



చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులను, తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను కలుపుతూ ఒక ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసిన యువ నాయకుడు విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.

విద్యార్థులు పాఠశాల స్థాయిలోనే లక్ష్యాలను నిర్దేశించుకొని ముందుకు వెళ్ళితే ఉపాధ్యాయలు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు దిశ నిర్దేశం చేస్తు నడిపిస్తారని, నడవాల్సింది మాత్రం విద్యార్థులే అని, మీ జీవితానికి నిర్మాత అయినా, మార్గదర్శి అయినా మీరే కావాలి అన్నారు. విద్య ద్వారానే

వార్త 3 లో...

# మహిళలకు కుట్టు మిషన్ శిక్షణతో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది

**- జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి**




**గుంటూరు మేజర్ న్యూస్ :**
మహిళలు కుట్టు మిషన్ శిక్షణ పొందడం ద్వారా ఆత్మవిశ్వాసం పెరుగుతుందని స్వయం ఉపాధి పొందగలుగుతారని జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి పేర్కొన్నారు. గుంటూరు కోవిడ్ ఫైటర్స్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గుంటూరు నగర మహిళలకు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమాన్ని ఈనెల 7వ తేదీ గుంటూరులోని కోబాల్ట్ పేటలో జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి ప్రారంభించి ప్రసంగించారు. కోవిడ్ ఫైటర్స్ గుంటూరు నగరంలో చేస్తున్న బహుముఖ కార్యక్రమాలను అభినందించారు. పేద మహిళలు నైపుణ్యాలను మెరుగుపరుచుకోగలిగితే కుటుంబాన్ని అభివృద్ధి పథంలో నడపగలరన్నారు. భారతదేశంలో నేడు ఉన్న ఆర్థిక పరిస్థితులలో రాజకీయ నేతలు మాటలు విని, ఎక్కువమంది పిల్లలను కన వద్దని జనాభా నియంత్రణ జరగాలన్నారు. భవిష్యత్తులో కోవిడ్ ఫైటర్స్ ఆధ్వర్యంలో వందలాది మహిళలకు కుట్టు మిషన్ల శిక్షణ అందించగలరని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. కుట్టు మిషన్ పై ఉచితంగా శిక్షణ పొందాలని ఆశిస్తున్న మహిళలు 8143222456, 9397602553 నంబర్లను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నేస్తం అధ్యక్షులు జలీల్ అహ్మద్, డా౹౹ఎషామా సుల్తానా, డా౹౹ముస్తఫా, మైనార్టీ నాయకులు టోపీ బాబు, కోవిడ్ ఫైటర్స్ నేత అల్లా బక్షు తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# ప్రభుత్వ పాఠశాల అంటే చిన్నచూపు తగదు

## -వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి




గుంటూరు మేజర్ న్యూస్ : తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చదివించేందుకు ముందుకు రావాలని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసించి ఐఏఎస్ కి ఎంపికైన పలువురి స్ఫూర్తి ప్రదాతలను ఆదర్శంగా తీసుకోవాలని జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి పిలుపునిచ్చారు. డిసెంబర్ 7వ తేదీ స్థానిక శారద విద్యానికేతన్ ప్రాంగణంలో నిర్వహించిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి ప్రసంగిస్తూ నేడు ప్రైవేట్ విద్యా సంస్థలు ర్యాంకుల వేటలో పడి కోళ్ల ఫారాలను తలపిస్తున్నాయని, తల్లిదండ్రులు తమ పిల్లలను కేవలం మార్కుల కోసమే చదివించకుండా వారి మనోవికాసానికి తోడ్పడాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ఉంటారని, తమ పిల్లలను అక్కడ చేర్పించగలిగితే ఆర్థిక భారం నుండి విముక్తి పొందవచ్చు అని తెలిపారు. గత 102 సంవత్సరాలుగా శారద విద్యానికేతన్ విలువలతో కూడిన విద్యను అందిస్తూ ఎందరినో ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దిందని వారు పేర్కొన్నారు.. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి కోటిరత్నం ప్రసంగిస్తూ విద్యార్థులలో నైతిక విలువలు పెంపొందించాల్సిన బాధ్యత తల్లిదండ్రులు, గురువులపై ఉందని పేర్కొన్నారు. నేస్తం సహ వ్యవస్థాపకులు టి. ధనుంజయ రెడ్డి ప్రసంగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 43 వేల ప్రభుత్వ విద్యాలయాల్లో తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం నిర్వహించడం శుభ పరిణామం అని, ప్రభుత్వ విద్యాలయాల అభివృద్ధికి ఇది నాంది కాబోతుందని తెలిపారు. ఈ సందర్భంగా శారద విద్యానికేతన్ అభివృద్ధికై తోడ్పాటు అందిస్తున్న దాతలకు ఈవో టి శ్రీనివాస్ జి శ్రీనివాసరావు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ డాక్టర్ రాజేష్ రోషన్, ఉన్నవ లక్ష్మీనారాయణ దంపతుల వారసురాలు వి. హేమ, పూర్వ విద్యార్థినులు పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమం అనంతరం ఉదయం నిర్వహించిన ఆటల పోటీలలో విజేతలుగా నిలిచిన పేరెంట్స్ కు అతిథులు, సిబ్బంది చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.

# బోధవ్యాధి వ్యాప్తి సర్వే

తెనాలి, మేజర్ న్యూస్ బోధవ్యాధి నివారణలో భాగంగా పట్టణ పరిధిలోని బీసీ కాలనీలో బోధవ్యాధి వ్యాప్తి ఎంత శాతం ఉన్నది అన్న కోణంలో శాంపిల్ సర్వేగా ఎంపిక చేసి రక్తపూతలు నమూనాలను సేకరించినట్లు జిల్లా మలేరియా అధికారి తలాటం మురళీకృష్ణ సుబ్బరాయణం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంపిల్ రక్త పరీక్షల ద్వారా పరీక్షించి



బోధవ్యాధి క్రిమి రక్తంలో ఎంత శాతం వ్యాధి వ్యాపింప చేయగలదు అని ఒక అవగాహన ద్వారా వ్యాధి నివారణ చికిత్స అందించడానికి అవకాశం ఉంటుందన్నారు. మొత్తం 300 రక్తపరీక్షల నమూనాలను సేకరించి ల్యాబ్ కు పంపించినట్లు తెలిపారు. అసిస్టెంట్ మలేరియా అధికారి చిరసాని ప్రభాకర రెడ్డిఅన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ హెల్త్ ఇన్స్పెక్టర్ గుద్దంటి రవికుమార్, సబ్ యూనిట్ అధికారి శ్రీకంఠ ఉమాకాంత్, వంగల పున్నారెడ్డి, జూనియర్ హెల్త్ ఇన్స్పెక్టర్ తిరువీధుల రామప్రసాద్, హెల్త్ అసిస్టెంట్ మున్నంగి రత్నాకరరావు, షేక్ బాషీద్ ఏఎన్ఎం కొండమ్మ ఆశా కార్యకర్తలు రాణి, వాణి తదితరులు పాల్గొన్నారు.

# యువత ఫ్యాక్షన్‌కు దూరంగా ఉండాలి

**- తోట వీరాంజనేయులు**



వెల్దుర్తి మేజర్ న్యూస్ : పల్నాడు జిల్లా, వెల్దుర్తి మండలం లోని గుండ్లపాడు గ్రామంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెదేపా యువ నాయకులు తోట వీరాంజనేయులు, పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తోట వీరాంజనేయులు మాట్లాడుతూ పిల్లల భవిష్యత్తును చదువుతో మార్చగలమని అన్నారు. అదేవిధంగా పిల్లలు బాగా చదువుకుని తమ తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, సొంత ఊరికి, తమ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాల్సిందిగా కోరారు. అదేవిధంగా యువత ఫ్యాక్షన్ కు దూరంగా ఉండాలని ఆయన సూచించారు. గతంలో పల్నాడు ప్రాంతం ఫ్యాక్షన్ కు కేంద్ర బిందువుగా ఉండేదని.. నేడు పల్నాడులో ప్రశాంత వాతావరణ నెలకొందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా యువత అత్యున్నత స్థాయికి చేరుకునే విధంగా కృషి చేయాలని, ఉన్నత స్థాయిలో ఉండాలని విద్యార్థిని, విద్యార్థులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తోట వీరాంజనేయులు, స్థానిక కూటమి నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# "ప్రజాదర్బార్"ను సద్వినియోగం చేసుకోవాలి



నూజెండ్ల మేజర్ న్యూస్:- మండల కేంద్రంలో గల మండల పరిషత్ కార్యాలయం వద్ద సోమవారం ఉదయం 10 గంటలకు ప్రజా దర్బార్ నిర్వహించడం జరుగుతుందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి పావులూరు ఉమాదేవి పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా దర్బార్ కార్యక్రమం శాసనసభ్యులు జీవి ఆంజనేయులు నిర్వహిస్తున్నారు. మండలంలోని ప్రజలకు ఏమైనా సమస్యలు ఉన్నచో శాసనసభ్యులు వారికి వినతి పత్రం ద్వారా సమస్యలు వివరించి వెంటనే తమ సమస్యలను పరిష్కరించుకోవాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి తెలిపారు.

# విద్యాలయాల పట్ల ప్రతి ఒక్కరు మక్కువ పెంచుకోవాలి




గుంటూరు మేజర్ న్యూస్ : మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశం గుంటూరు చౌత్రా సెంటర్లోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ఘనంగా జరిగింది. విద్యార్థుల తల్లిదండ్రులు ఎంతో ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. తల్లిదండ్రులకు వివిధ రకాల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. సమావేశంలో పాల్గొన్న సర్వ శిక్ష ఏపీసి విజయలక్ష్మి పాఠశాలలోని తరగతి గదులను పరిశీలించారు. వివిధ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొంటున్న తల్లిదండ్రులను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈసమావేశం తల్లిదండ్రులకు పాఠశాల పట్ల ఆసక్తిని రేపించిందని, ఉత్సాహంగా నూటికి నూరు శాతం తల్లిదండ్రులు పాల్గొనటమే దీనికి నిదర్శనం అని అన్నారు. ముగ్గుల పోటీల్లో సైతం ముస్లిం మహిళలు పాల్గొనడం ఎంతో అభినందనీయమని అన్నారు. మున్సిపల్ కార్యాలయ పి.ఓ రామారావు మాట్లాడుతూ ప్రభుత్వం మంచి ఉద్దేశంతో నిర్వహించిన ఈ కార్యక్రమం దిగ్విజయంగా నిర్వహించడం ఎంతో అభినందనీయమని అన్నారు. పేరెంట్స్ కమిటీ తరపున సలీం మరియు దుర్గాప్రసాద్ మాట్లాడుతూ తల్లిదండ్రులకు పాఠశాల పట్ల ఎంతో స్నేహపూర్వక సంబంధం కొనసాగడానికి ఈ సమావేశం దోహదపడుతుందని అన్నారు. డిప్యూటీ మేయర్ షజిల విజేతలైన తల్లిదండ్రులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మైనార్టీలు ఉన్నత విద్యను అభ్యసించి తమ జీవితాలను అభివృద్ధి బాట ఏర్పరుచుకోవాలని అన్నారు. కార్పొరేటర్ చిష్టి మాట్లాడుతూ విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని డ్రగ్స్ మాదకద్రవ్యాల విషయంలో దూరంగా ఉండాలని ఏదైనా సమాచారం తమ దృష్టికి వచ్చిన వెంటనే అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.డి. ఖాసీం పాఠశాల ప్రగతి నివేదిక చదివారు. ఈ కార్యక్రమం ఇంత విజయవంతంగా నిర్వహించడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల సమాజంలో కీలక పాత్ర పోషిస్తుందని, మైనార్టీలకు విద్య ఒక ఆయుధం కాబట్టి ప్రతి ఒక్కరు విద్యను అభ్యసించాలంటే తమ పాఠశాలను కాపాడుకోవాలని, పాఠశాల ప్రతి ఒక్కరి హక్కు అని అన్నారు. ఈ సమావేశం ఇంత విజయవంతంగా నిర్వహించడానికి కారణమైన పేరెంట్స్ కమిటీ చైర్మన్ సభ్యులు, ఉపాధ్యాయులు తదితరులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా 2013లో పాఠశాల ఆర్చి దాత వై. కోటేశ్వరరావును పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ చిష్టి, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ దుర్గ, వైస్ చైర్మన్ మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# వినుకొండ సివిల్ సప్లై లో భారీ కుంభకోణం ..!

(మొదటి పేజీ తరువాయి)

చెప్పవచ్చు. బొల్లాపల్లి మండలంలోని పేరూరుపాడు గ్రామానికి చెందిన రెండు అంగన్వాడి సెంటర్లకు 35 అర లీటరు ఆయిల్ ప్యాకెట్లు మంజూరు కాగా, అందులో కేవలం 10 ప్యాకెట్లు మాత్రమే పంపించి డీలర్ల వద్ద తీసుకోమని చెప్పగా, అక్కడకు చేరుకున్న అంగన్వాడీలు షాక్కు గురయ్యారు. కేవలం పది ప్యాకెట్లే పంపించారని ,తంబు వేయమని డీలర్లు అడగగా, మిగిలిన 21 ప్యాకెట్ ల సంగతేంటని డీలర్ను అడగగా, మాకు పంపలేదని, అంగన్వాడి కార్యకర్తలకు డీలర్లు సమాధానం చెప్పారు. దీని విషయమై అంగన్వాడీ కార్యకర్తలు సివిల్ సప్లైస్ ఆఫీస్ వినుకొండలో ఉండే, సిబ్బంది కృష్ణారెడ్డి వద్దకు వెళ్లి పది ప్యాకెట్లే వచ్చాయి, మిగిలిన 21 ప్యాకెట్ల సంగతేమిటని ప్రశ్నించగా ,ముందుగా వెల్లటూరు డీలర్ వద్దకు పంపించామని, తదనంతరం ఆటోలలో పేరూరుపాడు పంపించామని సమాధానం చెప్పారు. ఈ విషయమై గ్రామంలో గల ముగ్గురు రేషన్ షాపు డీలర్లు, అంగన్వాడీలు కలసి ఫోన్ ద్వారా ఎం ఎల్ ఎస్ పాయింట్ డేటా ఎంట్రీ ఆపరేటర్ కృష్ణారెడ్డినీ సంప్రదించగా సరుకు ఆటోలో పంపించామని చెప్పి తప్పించుకున్నా రు.

సరుకు రాలేదని వారు చెప్పడంతో డీలర్లు , అంగన్ వాడీలు ఖంగు తిన్నారు. అదే రోజు న ఎస్ డి టి ని కలిసి తమకు నూనె ప్యాకెట్లు రాలేదని అంగన్వాడీలు ఫిర్యాదు చేశారు.

కృష్ణారెడ్డికి ఫోన్ చేసి అంగన్ వాడిల సమస్యను పరిష్కరించమని సీఎస్డిటి చెప్పారు. అంగన్వాడి తో ఓబీలు ఉన్నాయని తెలిపినప్పటికీ కొంత సమయం అటు ఇటు తిరిగి ఆఫీసు నుండి సిబ్బంది వెళ్లిపోయారని బాధితులు వాపోయారు. ఓబీలు ఉన్నట్లయితే ఆ 21 ప్యాకెట్ బ్యాలెన్స్ను స్టాక్ సివిల్ సప్లైస్ స్టాక్ పాయింట్లో ఉండాలి కదా అని అడగగా సమాధానం లేదు. ప్రతినెల ఇదే తరహాలో ఏదో ఒక గ్రామానికి జరుగుతుండడంతో ఆ స్టాకు ఏమవుతుంది, ఎక్కడకు పోతున్నాయి అనే సమాచారం ఎవరికి అందడం లేదు. గతంలోనూ ఇదే తరహాలో జరిగితే అప్పట్లో అంగన్వాడీ కార్యకర్తలు ధర్నాలు చేయడంతో సఖ్యత కుదరక వదిలివేశారు. అయితే ప్రస్తుతం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సివిల్ సప్లైస్ వ్యవస్థ పటిష్టం చేసి అక్రమాలను అడ్డుకోవడానికి కృషి చేస్తున్నటువంటి సమయంలో చిన్న చిన్న స్థాయిలోను ఇటువంటి అక్రమాలు బయటపడటం కోస మెరుపు. అక్రమాలకు పాల్పడుతున్న సివిల్ సప్లైస్ ఉద్యోగులు కనీసం సమాధానం కూడా చెప్పలేక వెళ్లిపోతుండటంతో అంగన్ వాడీలు ఆందోళనకు గురవుతున్నారు. స్టాక్ విషయం బాలింతలకు చిన్నారులకు గర్భిణీలకు ఏమి చెప్పాలో అర్థం కాని పరిస్థితిలో అంగన్వాడీలు ఉండగా స్టాకు ఎక్కడ ఉంది అనేది నేటికీ తేలక పోవడం విశేషం. ఒక గ్రామంలోని ఈ విధంగా ఉంటే నియోజకవర్గంలోని సుమారు 125 గ్రామ పంచాయతీలలో ఎంత మేర సాగు అవకతవకులకు గురవుతుందో అంచనాలు వేయలేని స్థితిలో ప్రజలు అధికారులు ఉన్నారు. ఉన్నతాధికారులు సిబ్బంది ఇచ్చే ముడుపులు పుచ్చుకొని అవకతవకలు పాల్పడుతున్నట్లు విమర్శలు వస్తుండగా నిమ్మకు నీరు ఇచ్చినట్లు ఉన్నతాధికారులు ఉండడం గమనార్హం. ఏది ఏమైనా పేదలకు అందించే సివిల్ సప్లైస్ సరుకుల విషయంలో పర్యవేక్షించి ఉన్నతాధికారులు న్యాయం చేయాల్సిందిగా ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై వినుకొండ సివిల్ సప్లై డిప్యూటీ తాసిల్దార్ విద్యాసాగర్ ను వివరణ కోరగా ఈ విషయం తన దృష్టికి రాలేదని చెప్పారు.

# నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ ధ్యేయం

(మొదటి పేజీ తరువాయి)



ఉన్నత స్థితికి వెళ్ళవచ్చు అని , పాఠశాలలో ఆత్మాభిమానం, కరెక్టర్, కమ్యూనికేషన్, సృజనాత్మకత అభివృద్ధి చెందుతుందన్నారు.అల్లరి చేసే విద్యార్థులని అంతరిక్ష పరిశోధకులుగా , పరీక్షలు అంటే భయపడే వారిని ప్రొఫెసర్లుగా , చదువు అంటే చెమటలు పట్టే వారిని చరిత్రకారులుగా ముందుకు నడిపించగలిగే శక్తివంతులు ఉపాధ్యాయులు అన్నారు. విద్యార్థులకు కేవలం పుస్తకాల నుంచే గాక గుండె లోతుల నుంచి ఉపాధ్యాయులు పాఠాలను నేర్పగలిగితే విద్యార్థుల భవిష్యత్తు బంగారుమయం అవుతుందన్నారు.జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధన, విద్యార్థుల సామర్థ్యాలు వారి తల్లిదండ్రులకు తెలియజేసేందుకు ప్రభుత్వం మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశం నిర్వహిస్తుందన్నారు జిల్లాలో 1064 ప్రభుత్వ పాఠశాలలో మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశాలు జరిగాయన్నారు. సమావేశంలో విద్యార్థులకు చదువుతోపాటు వారికి ఇతర రంగాల్లో ఉన్న ప్రావీణ్యాన్ని తెలియజేస్తూ హెచ్ పీ ఎస్ ప్రోగ్రెస్ కార్డులు అందించడంతోపాటు ఎన్సీడీ ద్వారా నిర్వహించిన వైద్య పరీక్షల కార్డులను అందించడం జరుగుతుందన్నారు. పాఠశాలల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలి అంటే విద్యార్థులతో పాటు ఉపాధ్యాయుల హాజరు శాతం 95 శాతం పైనే ఉండాలన్నారు. పాఠశాల విద్యా బోధన, ఫలితాలు సాధనకు, మౌలిక సౌకర్యాలపై ప్రభుత్వం పాఠశాలకు ఫైవ్ స్టార్ రేటింగ్ ఇస్తుందన్నారు. మేడికొండూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు విద్యాబోధన ఫలితాల సాధనలో సింగల్ స్టార్ , మౌలిక సౌకర్యాలు 3 స్టార్ వచ్చిందన్నారు.తాడికొండ శాసనసభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచనలకు అనుగుణంగా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆలోచనలతో ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధనలపై విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియజేయాలనే లక్ష్యంతో మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశాన్ని ప్రభుత్వం నిర్వహిస్తున్నదన్నారు. విద్యార్థుల మనస్తత్వాన్ని అర్థం చేసుకొని ఉపాధ్యాయులు సున్నితంగా వారికి అర్థమయ్యేలా విద్యాబోధన చేయాలన్నారు. మొబైల్, మత్తు పదార్థల వంటి ఆకర్షణలకు విద్యార్థులు గురి అయితే వాటిని ప్రాథమిక స్థాయిలోనే అరికట్టాలని లేని పక్షంలో వారు సమాజంలో ప్రమాదకరంగా మారతారన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పిల్లల చదువుతో పాటు వారికి ఇతర రంగాల్లో ఉన్న ప్రావీణ్యాలను గుర్తించి వారి సర్వతోముఖ అభివృద్ధికి కృషి చేయాలన్నారు.

జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశం నిర్వహిస్తున్నందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు దన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.

విద్యార్దులతో మత్తు పదార్ధాలకు దూరంగా వుంటామని , విద్యార్దుల తల్లితండ్రులు, ఉపాధ్యాయులతో రాష్ట్రాన్ని సరస్వతి నిలయంగా తీర్చిదిద్దుతామని ప్రమాణం చేయించారు. వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్దులకు ప్రశాంసా పత్రాలు అందించారు.

సమావేశంలో గుంటూరు ఆర్డిఓ కే. శ్రీనివాస రావు , జిల్లా విద్యాశాఖాధికారిణి రేణుక, జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారిణి డా.విజయలక్ష్మి, జడ్పీటీసీ సిద్దయ్య, ఎంపీటీసీలు స్వప్న రాకేష్, కొలకలూరి సుబ్రహ్మణ్యం, ముంతాజ్, సర్పంచి నాగమణి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జయప్రద , స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ అధ్యక్షులు లాం ఆదాం, గ్రామ పెద్దలు, పూర్వ విద్యార్థులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# తెనాలిలో ఎస్పీ ఆకస్మిక తనిఖీ

(మొదటి పేజీ తరువాయి)

రద్దీని స్వయంగా పరిశీలించారు. అనంతరం వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ పట్టణంలోని పలు ప్రాంతాలో ట్రాఫిక్ సమస్య ఉన్నట్లు గమనించామని చెప్పారు. సమస్య పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై స్థానిక అధికారులతో చర్చించామని చెప్పారు. జిల్లాలో క్రైమ్ రేటు తగ్గుముఖం పట్టిందని వెల్లడిస్తూ ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో 50 సీసీ కెమెరాలు ఏర్పాటుకు కృషి చేస్తున్నామని చెప్పారు. రోడ్డు ప్రమాదాలు కొద్దిగా పెరిగాయని వాటిని అరికట్టేందుకు చర్యలు తీసుకుంతున్నట్లు చెప్పారు. రౌడీషీటర్ల కదలికలపై ప్రత్యేక దృష్టి సారించామని ప్రతి వారం ఆయా స్టేషన్లలో కౌన్సిలింగ్ ఇస్తున్నట్లు చెప్పారు. రౌడీషీటర్లు హద్దుమీరితే కఠిన చర్యలు తప్పవన్నారు. అన్ని విభాగాలను సమన్వయం చేసుకుంటూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఎస్పీ సతీష్ కుమార్ తెలిపారు. కార్యక్రమంలో డీఎస్పీ జనార్దన రావు, పట్టణ సీఐ లు మల్లిఖార్జునరావు, రాములు నాయక్, ఎస్ రమేష్ బాబు, రూరల్ సీఐ బెల్లం శ్రీనివాసరావు, ఎస్ఐ లు ఉన్నారు.

# మెగా పేరెంట్స్ టీచర్స్ ఆత్మీయ సమావేశం

దుగ్గిరాల , మేజర్ న్యూస్ దుగ్గిరాల మండలం దుగ్గిరాల గ్రామంలోని నిమ్మగడ్డ ఫౌండేషన్ జిల్లా పరిషత్ బాలుర పాఠశాల. లోశనివారం మెగా తల్లిదండ్రుల ఉపాధ్యాయులఆత్మీయ సమావేశం ఘనంగా జరిగింది .సమావేశము. న కు ముఖ్య అతిథిగా డిపిఓ మండల ప్రత్యేక అధికారి బి సాయిబాబు హాజరయ్యారు .ముందుగా పాఠశాల ప్రాంగణంలో నీ సరస్వతి దేవి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు . అనంతరం పాఠశాల ప్రాంగణంలో ఉన్న వేదిక వద్ద సమావేశం ను నిర్వహించారు . ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాల.సుందరం అధ్యక్షత వహించారు .మండలంలోని మొత్తం 58 పాఠశాలలో ఆత్మీయ సమావేశాలు జరిగాయి. తొలిగా వేదిక వద్ద ఉన్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం సర్వేపల్లి రాధాకృష్ణ విగ్రహాలకు పూలమా. ల నులు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఎంపీపీ షేక్. జ.బీ న్ మండల పార్టీ అధ్యక్షురాలు కే సం నేని శ్రీ అనిత ,జడ్పిటిసి ఎం అరుణ ,సర్పంచ్ బి. ఖుషి భాయ్, రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి గూడూరు వెంకటరావు , పార్టీ సీనియర్ నాయకులు వెని గళ్ళ శ్రీ . కృష్ణ ప్రసాద్ నియోజకవర్గ తెలుగు నాడు ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు వల్లూరు నరసింహారావు ,ఎంఈఓ కాజా లక్ష్మీనారాయణ ఎంపీడీవో ఏ .శ్రీనివాసరావు ,ఎంఆర్ఓ ఐ సునీత ,మండల నాయకులు చంటి బి లలితానంద ప్రసాద్ డాక్టర్ ఇందిర విద్యార్థులు,తల్లిదండ్రులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## శరణు ఘోషతో మారుమోగిన దుగ్గిరాల



దుగ్గిరాల, మేజర్ న్యూస్ .స్వామియే శరణమయ్యప్ప శరణం స్వామియే శరణమయ్యప్ప అంటూ దుగ్గిరాల గ్రామం శనివారం మార్మోగింది .. సుబ్రహ్మణ్యం షష్టి నీ పురస్కరిం.చుకుని గ్రామములోని. శ్రీ. మణికంఠ అయ్యప్పస్వామి ఆలయం లోప్రత్యేక పూజ కార్యక్ర.మాలు చేపట్టారు. తెలుత రైలు పేటలోని శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి దేవస్థానం నుండి కన క త ప్పెట్లు నడుమ అయ్యప్ప భవాని మాలధారులు ఊరేగింపు కార్యక్రమాన్ని జరి.పారు . రైలుపేట ,యాదవ బజార్ శివాలయం సెంటర్ జెండా చెట్టు మీదుగా అయ్యప్పలు ఆలయానికి ప్రదర్శనగా చేరుకున్నారు. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అగ్నిగుండం ద్వారా కాలి నడకన వెళుతూ దేవతామూర్తులని దర్శించు కున్నారు. గణపతి, సుబ్రహ్మణ్యం అయ్యప్ప స్వాములకు అభిషేకం నిర్వహించారు. పంచామృతాభిషేకాలతో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు . గ్రామంలో నీ. మహిళలు,భక్తులు. విశేషంగా పాల్గొని స్వామివారిని దర్శించు కుని తీర్థ. ప్రసాదాలు స్వీకరించారు.అనంతరం వేలాదిమంది భక్తులకు. అన్న సంతర్పణ. జరిగింది . దీంతో దుగ్గిరాల గ్రామంలోపండుగ వాతావరణం నెలకొనడం తో. పాటు అయ్యప్పల ఘోష మార్మోగింది. .

## తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశాలతో సరికొత్త చరిత్ర: చీఫ్ విప్ జీవీ



వినుకొండ మేడ్ న్యూస్ వినుకొండ బాలుర ఉన్నత పాఠశాలలో పీటీఎం సమావేశంలో పాల్గొన్న జీవీ రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి 45వేల 94కు పైగా పాఠశాలల్లో కోటిమందికిపైగా భాగస్వామ్యంతో మెగా పేరెంట్స్ మీటింగ్‌లతో ప్రపంచంలోనే మంత్రి లోకేష్ అరుదైన రికార్డు నెలకొల్పారన్నారు ప్రభుత్వ చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. ఇలాంటి కార్యక్రమం మనదేశంలో ఏ రాష్ట్రంలో కూడా జరగలేదని, విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల మధ్య ఓ ఆత్మీయ వారధిగా నిలుస్తుందన్నారు. శనివారం వినుకొండ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మెగా సమావేశంలో జీవీ ఆంజనేయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన విద్యా రంగంలో సమూల మార్పులు తీసుకువస్తున్న మంత్రి లోకేష్‌కు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు చెప్పారు. అలానే పాఠశాలల్లో మౌలిక వసతుల మెరుగదలతో పాటు చదువుకునే ప్రతివిద్యార్థికి ఏడాదికి రూ.15 వేల చొప్పున ఇచ్చే తల్లికి వందనం కార్యక్రమాన్ని త్వరలోనే ప్రారంభించబోతున్నం దుకు సంతోషంగా ఉంద న్నారు. ఆ పథక కోసం బడ్జెట్ రూ.6,487 కోట్లు కేటాయించారని విద్యారంగానికి రూ.38,722 కోట్లు కేటాయించడం కూడా చరిత్రగా పేర్కొన్నారు. పాఠశాలల్లో సిబ్బంది కొరత తీర్చడానికి కూడా మంత్రి లోకేష్ రాగానే సంస్థాగత మార్పులు తీసుకొచ్చారని, గతంలో 10 మంది ఉన్నచోట 20 మందిని చేశారని తెలిపారు. ప్రమాణాల మేరకు బోధన కోసం 16,437 కొత్త టీచర్ల నియామకానికి శ్రీకారం చుట్టారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యంగా పెట్టుకున్న ఇంటికో పారిశ్రామికవేత్త, స్వర్ణాంధ్రప్రదేశ్ సాధనలో విద్యావ్యవస్థ పునాదుల్ని ఇలా బలోపేతం చేయడం ఎంతో కీలకమన్నారు. ఇదే సమయంలో చదువులో ఫెయిలైనా జీవితంలో విజయం సాధించిన వారు ఉంటారని, తాను కూడా డిగ్రీలో ఫెయిలయ్యానని, కానీ ఈరోజు తమ కంపెనీలో 20 రాష్ట్రాల్లో 5 వేలమందిపైగా ఉద్యోగాలు చేస్తున్నారని చెప్పారు. చదవటం లేదని పిల్లలను ఎప్పుడూ తిట్టవద్దని, దురాలవాట్లకు మాత్రం దూరంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. గత ప్రభుత్వ హయాంలో కళాశాలల్లో గంజాయి, గుట్కా సంస్కృతిని తీసుకొచ్చారని, సంపాదనే ధ్యేయంగా పనిచేసి యువత భవిష్యత్తును నాశనం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పిల్లలకు మంచి అలవాట్లు, ఆలోచనలు, సత్ప్రవర్తన గురించి తల్లిదండ్రులు ఆలోచించాలన్నారు. సమాజంతో పాటు 10 మందికి ఉపయోగపడే విధంగా ఎదిగితే చాలు అని సంతోషపడాలన్నారు. పిల్లల ఉత్తమ భవిష్యత్తుకు మంచి బాటలు వేయాలని, మంచి వైద్యుడు కావాలి, ప్రజలకు సేవ చేయాలి, మంచి ఇంజినీర్ కావాలి, ఆ ప్రాంత అభివృద్ధికి సహాయ పడాలని తల్లిదండ్రులు ఆలోచించాలన్నారు. ప్రతి విద్యార్థి కలాం చెప్పినట్లు గొప్ప గొప్ప ఆశయాలు పెట్టుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని కోరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంకా ప్రభుత్వ అధికారులు టిడిపి నాయకులు షమీంఖాన్,పఠాన్ ఆయూబ్ ఖాన్, సౌదా గారు జానీ భాషా, పత్తి పూర్ణచంద్రరావు, పీవీ సురేష్ బాబు, ఫోన్ల నరసింహారావు, పలువురు పాల్గొన్నారు.

## పిల్లలు బంగారు భవిష్యత్తు కోసం తల్లిదండ్రుల ఆలోచనలతో ఒక అడుగు

### గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

శనివారం పాత గుంటూరు గొలుసు కొండలరావు నగర్ మున్సిపల్ స్కూల్లో జరిగిన మెగా పేరేంటి టీచర్ సమావేశంలో ముఖ్యఅతిథిగా గుంటూరు తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు మొహమ్మద్ నసీర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ భారతదేశంలో గతంలో ఎన్నడూ జరగని రీతిలో మెగా తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్డీఏ కూటమే ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహకారంతో నారా లోకేష్ ఆలోచనలతో మొట్టమొదటిసారి ప్రవేశపెట్టడం అభినందనీయం అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో విద్యాశాఖ మంత్రి ఆదేశాల ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో పండగ వాతావరణం నెలకొందని తల్లితండ్రుల మరియు ఉపాధ్యాయుల సమావేశానికి ముఖ్య ఉద్దేశం వారి పిల్లలపై తల్లితండ్రుల సంరక్షణ పర్యవేక్షణ చాలా ముఖ్యమని అన్నారు. అదేవిధంగా గవర్నమెంట్ స్కూల్లో మంచి ప్లేగ్రౌండ్ నాణ్యమైన విద్య అందించే ఉపాధ్యాయులు ల్యాబ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ గవర్నమెంట్ స్కూల్ లలో మాత్రమే ఉంటాయని కొన్ని కార్పొరేట్ స్కూల్లలో ఇరుకు గదులు సరైన వసతులు ప్లే గ్రౌండ్ లో ఉండే పరిస్థితి లేవని తెలిపారు.రాష్ట్ర యువతకు ఉపాధి కల్పహించేందుకు కృషి చేస్తునరాని ఎమ్మెల్యే నసీర్ అన్నారు ఈ కార్యక్రమం లో కార్పొరేటర్ ఎల్లా ఉల్లా అశోక్. వార్డ్ అధ్యక్షులు ఉస్మాన్.అనిల్. జమీర్, మజహర్, ఇలియాజ్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాలల హక్కులపై అవగాహన



మంగళగిరి మేజర్ న్యూస్: మంగళగిరి దళిత శిబిరంలో గుడ్ షెఫర్డ్ సిస్టర్స్ స్వచ్ఛంద సేవా సంస్థ చైల్డ్ ప్రొటెక్షన్ ప్రాజెక్ట్ ఇంచార్జ్ సిస్టర్ లతా ఆధ్వర్యంలో కెపాసిటీ బిల్డింగ్ ఆన్ చైల్డ్ ప్రొటెక్షన్ సిస్టమ్స్ పై అవగాహన కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జై ఇశ్రాయేలు మాట్లాడుతూ బాలలకు ప్రధానంగా నాలుగు హక్కులు కలవని అన్నారు. ఆ హక్కులను పూర్తిస్థాయిలో వారు పొందుకుంటున్నారా లేదా అని ప్రతి ఒక్కరు కూడా గమనించాల్సిన అవసరం ఉంది అన్నారు. బాలల హక్కులకు భంగం కలిగిన ఎడల వెంటనే చైల్డ్ లైన్ 1098 కి లేదా 100 కి ఫోన్ చేసి పిల్లలు ఎదుర్కొంటున్న సమస్యలను గురించి తెలియచేయాలి అని అన్నారు. బాలలను తిరిగి స్కూల్స్కు పంపించే విధంగా బాల్య వివాహాలను నిర్మూలించడం బాలలపై జరుగుతున్న లైంగిక నేరాలను నిర్మూలించడం ఇటువంటి అంశములపైన పని చేయాలి అన్నారు. ఏ పోతురాజు మాట్లాడుతూ నేటి సమాజంలో బాలలు మొబైల్ ఫోన్స్ ఎక్కువగా వాడుతూ ఆన్లైన్ మోసాలకు గురవుతున్నారని తల్లిదండ్రులైన మీరు మీ పిల్లలు ఫోన్లో ఏం చూస్తున్నారు అనే విషయాన్ని గ్రహించాలి అన్నారు. టోల్ ఫ్రీ నెంబర్స్ గురించి పిల్లలకు పెద్దలకు అందరికీ పూర్తిస్థాయిలో తెలిసి ఉండాలని సూచించారు అంగన్వాడి టీచర్ బుజ్జి మేడం మాట్లాడుతూ పిల్లల పట్ల అశ్రద్ధ వహించొద్దని కుటుంబంలో ఆడపిల్లని మగ పిల్లవాడిని ఒకే దృష్టితో చూడాలని అందరికీ సమానంగా హక్కులు ఉన్నాయని అన్నారు. బాల్య వివాహాలకు పిల్లలను ప్రోత్సహించవద్దని బాల్యవివాహాల వల్ల కలిగే కలిగే నష్టాలను గురించి వివరించారు. విజయలక్ష్మి అంగన్వాడీ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

### వడ్డీ రాజుల సంఘం ఆధ్వర్యంలో

## అంకమ్మ గుడి ప్రతిష్ట



**వినుకొండ, మేజర్ న్యూస్**

వినుకొండ నియోజకవర్గ ఒడియా రాజుల సంఘం ఆధ్వర్యంలో హనుమాన్ నగర్ కొండ వద్ద శ్రీ అంకమ్మ గుడి ప్రతిష్ట మహోత్స వం దేవస్థానం ఆవరణలో నిన్న అనగా శు క్రవారం నుండి రేపు ఆదివారం ఉదయం 8:30కు గుడిలో అమ్మవారి ప్రతిష్ట పోతురాజు ప్రతిష్ట నిర్వహిస్తున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ తెలిపారు ఈ ప్రతిష్ట కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వినుకొండ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు చీఫ్ ఇఫ్, మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లికార్జున రావులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని తెలిపారు. అనంతరం ఆదివారం మధ్యాహ్నం భారీ అన్నసంతర్పణ నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమ అమ్మవారి భక్తులు అభివృద్ధి కమిటీ బత్తుల హనుమంతరావు కుంచల తిరుమల బాబు తన్నీరు సంతోష్ గుంజి శ్రీను తన్నీరు వెంకయ్య ధర్మవరపు సత్యం వేముల శ్రీనివాసరావు బత్తుల సురేష్ తదితరులు పాల్గొని భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు చేశారు.

# విద్యార్థులకు స్క్రీనింగ్ పరీక్షలు

సత్తెనపల్లి, మేజర్ న్యూస్: మంచి సమాజం రూపొందాలంటే మంచి విద్యా వ్యవస్థ ద్వారా మాత్రమే సాధ్యపడుతుందని, విద్యా ప్రమాణాలు పెంచి పాఠశాల విద్య బలోపేతం చేస్తామని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. శనివారం పట్టణంలోని సుగాలి హైస్కూల్ మరియు సత్తెనపల్లి రూరల్ మండలం నందిగామ గ్రామంలో మెగా పేరెంట్– టీచర్ మీటింగ్ కార్యక్రమంలో శాసన సభ్యులు కన్నా లక్ష్మి నారాయణ పాల్గొని ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ..తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం ఒక మైలురాయి లాంటిదని,తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు పాఠశాల మధ్య ఒక దృఢమైన బంధాన్ని ఏర్పరచడానికి ఉద్దేశించిన కీలకమైన కార్యక్రమమే, ఈ తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశమని అన్నారు.తల్లిదండ్రులు తమ పిల్లలు విద్యాపరంగా, ప్రవర్తనా పరంగా ఏ స్థాయిలో ఉన్నారో మరియు సమాజ అంశాల పట్ల ఎలాంటి అవగాహన కలిగి ఉన్నారో తెలుసుకోవడంతోపాటు, అర్థం చేసుకోవడానికి ఉపయోగపడుతుందన్నారు.రాష్ట్ర విద్యాభివృద్ధిలో కూడా సమాజం కీలక భాగస్వామి కావాలన్నదే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రధాన ఆకాంక్ష అని చెప్పారు.ప్రభుత్వ పాఠశాలలను మరింత అభివృద్ధి చేసి రాబోవు 2047 సంవత్సరాంతానికి వికసిత ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దాలని సంకల్పించారు.ఇందులో భాగంగానే పేరెంట్ టీచర్స్ మీటింగ్ (పిటీయం) ని దేశంలోనే ఆదర్శవంతంగా నిర్వహించాలని సంకల్పించారని వివరించారు.రాజకీయాలకు దూరంగా... పాఠశాలకు దగ్గరగా విద్యావ్యవస్థను తీర్చిదిద్దే లక్ష్యానికి మా వంతు సహకారం అందిస్తామన్నారు.విద్యార్థుల అభ్యసన ఫలితాలు తెలుసుకోవడానికి, వారి ప్రవర్తన, ఆసక్తులు తెలుసుకోవడానికి ఈ సమావేశం ఎంతో ఉపయోగపడుతుందన్నారు.

దాతలు, పూర్వవిద్యార్థులు, సమాజ సేవకులు, స్వచ్ఛంద సంస్థలు ముందుకొచ్చి మన పాఠశాలకు కావాల్సిన సౌకర్యాలు సమకూర్చాలని కోరారు.వైద్యారోగ్యశాఖ సహకారంతో విద్యార్థులకు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వివిధ హోదాలలో ఉన్న ప్రభుత్వ అధికారులు, ఉపాధ్యాయులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

### మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని కలిసిన సర్పంచ్ నరేష్



మాచవరం, మేజర్ న్యూస్
తాడేపల్లి వైసీపీ కేంద్ర కార్యాలయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన గురజాల నియోజకవర్గ వైసిపి నాయకులు డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ తో పాటు మాచవరం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్, మాజీ సైనికులు రాగిడి నరేష్ కూడా మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.

### అధునాతన డెంటల్ క్లినిక్ ఏర్పాటు అభినందనీయం..

**వినుకొండ రాజారావు**



గుంటూరు మేజర్ న్యూస్ : ఆధునిక వైద్య సేవలకు పెట్టింది పేరైన గుంటూరులో డెంటల్ విభాగంలో ఐశ్వర్య డెంటల్ క్లినిక్ అండ్ ఇంప్లాంట్ సెంటర్ ను నగరంలోని రింగ్ రోడ్డులోని, సాయిబాబా రోడ్డు వద్ద ఎన్టీఆర్ కూడలి పక్కన ఏర్పాటుచేసిన డాక్టర్ ఐశ్వర్య పోలుమట్ల వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం అభినందనీయమని అధునాతన పరికరాలతో నూతన శాస్త్రీయ విధానాల ద్వారా పంటి సంబంధిత విషయాలను క్షుణ్ణంగా పరిశీలించి, చికిత్స చేయు నిపుణులు ఈ హాస్పిటల్ లో ఉండడం చాలా ఆనందాకమని, గుంటూరు నగరం లో మరో డెంటల్ క్లినిక్ ఏర్పాటు చేయడం గుంటూరు జోన్ లోని జిల్లాల ప్రజలకు అధునాతన చికిత్స అందుతుందని, ఆంధ్రప్రదేశ్ గెజిటెడ్ ఆఫీసర్స్ ఫోరం రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు అయిన డాక్టర్ జి శోభారాణి కుమార్తె డాక్టర్ .ఐశ్వర్య డెంటల్ క్లినిక్ ఇంప్లాంట్ సెంటర్ డాక్టర్ ఐశ్వర్య ఎం డి ఎస్,ఈ విషయం మాకు ఎంతో గర్వకారణం అని ప్రభుత్వం వైపు చూడకుండా సొంతంగా క్లినిక్ ఏర్పాటు చేయడం అభినందించదగ్గ విషయమని ఆంధ్రప్రదేశ్ గెజిటెడ్ ఆఫీసర్స్ ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వినుకొండ రాజారావు అభినందించారు.

ఈ కార్యక్రమంలో అధికారులు డాక్టర్ సిరాజుద్దీన్ ఖాన్, డాక్టర్ శారద, విజయ కుమారి, జయప్రకాష్, నాగేశ్వర రెడ్డి,రామకృష్ణ, వాణి, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

# చినకాకాని జడ్పీ హైస్కూల్‌లో కళావేదిక నిర్మాణానికి శంకుస్థాపన

**మంత్రి నారా లోకేష్ స్ఫూర్తితో నేరెళ్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్మాణం**

**రూ.15 లక్షల అంచనా వ్యయంతో కళావేదిక**

**శంకుస్థాపన చేసిన నేరెళ్ల ఫౌండేషన్ ఛైర్మన్ నేరెళ్ల మురళీ**



మంగళగిరి మేజర్ న్యూస్:
మంగళగిరి మండలం చినకాకాని గ్రామంలోని ముప్పవరపు సరోజినమ్మ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కళావేదిక నిర్మాణానికి శనివారం శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. నేరెళ్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ కళా వేదికను నిర్మించనున్నారు. నేరెళ్ల ఫౌండేషన్ ఛైర్మన్ నేరెళ్ల మురళీ మోహనకృష్ణ టెంకాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మురళీ మోహన కృష్ణ మాట్లాడుతూ చినకాకాని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధిలో తమ ఫౌండేషన్ భాగస్వామ్యం కావడం ఎంతో సంతోషంగా వుందన్నారు. గతంలో పాఠశాల అభివృద్ధికి తన వంతు సహకారం అందించానని, ఇప్పుడు విద్యార్థుల సౌకర్యార్థం కళావేదిక నిర్మాణాన్ని చేపట్టనున్నామని తెలిపారు. రాష్ట్ర ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేష్ విద్యారంగ అభివృద్ధికి చేస్తున్న కృషితో స్ఫూర్తిని పొంది రూ.15 లక్షల అంచనా వ్యయంతో కళావేదిక నిర్మాణ పనులను ప్రారంభించామని, విద్యార్థులు ఈ కళావేదికను సద్వినియోగం చేసుకుని తమలోని సృజనాత్మక నైపుణ్యాలను ప్రదర్శించడం ద్వారా ఉజ్వల భవిష్యత్తును పొందాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలను అందిస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయిని కే.శాంతమ్మ, నేరెళ్ల ఫౌండేషన్ ప్రతినిధి నేరెళ్ల నవీన్ నిశ్చల్, స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ ఛైర్మన బుల్లా నాగేశ్వరరావు, ఎస్ఎంసీ ఛైర్‌పర్సన భూక్యా శిరీష, కమిటీ సభ్యులు భూక్యా సురేష్, ఈదా ప్రతాపరెడ్డి, పలగాని గంగాధర్, పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు భాస్కర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# విద్యాభివృద్ధే లక్ష్యంగా పేరెంట్-టీచర్స్ సమావేశాలు

**వీవర్స్ కాలనీ ఎంటీఎంసీ ఉన్నత పాఠశాలలో ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ, పోతినేని శ్రీనివాసరావు**

**సీకే జూనియర్ కళాశాల ఉన్నత పాఠశాలలో పాల్గొన్న నందం అబద్దయ్య, చిల్లపల్లి శ్రీనివాసరావు**

**సీకే గర్ల్స్ ఉన్నత పాఠశాలలో పాల్గొన్న తమ్మిశెట్టి జానకీదేవి**




మంగళగిరి మేజర్ న్యూస్: విద్యార్థుల భవితకు బంగారు బాటలు వేసేందుకు అవసరమైన సలహాలు సూచనలు, పాఠశాలల అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై విద్యార్థుల తల్లిదండ్రులతో రాష్ట్ర వ్యాప్తంగా మెగా సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ అన్నారు. శనివారం మంగళగిరి పట్టణం వీవర్స్ కాలనీలోని ఎంటీఎంసీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశానికి ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ ముఖ్య అతిథిగా హాజరవ్వగా విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘనస్వాగతం పలికారు. స్కూలు ఆవరణను పరిశీలించి విద్యార్థులతో ఆమె మాట్లాడారు. హైస్కూలులో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలను ప్రజాప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి ఆమె తిలకించారు. మెగా పేరెంట్స్ సమావేశం సందర్భంగా పాఠశాలను అందంగా అలంకరించారు. విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, పేరెంట్స్ కు హెల్త్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా పంచుమర్తి అనురాధ మాట్లాడుతూ నాణ్యమైన విద్యను అందించడం, కార్య సాధన, దూరదృష్టిని అలవాటు చేయడమే ధ్యేయంగా మెగా పేరెంట్, టీచర్స్ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం పాఠశాల విద్య బలోపేతానికి తీసుకుంటున్న నిర్ణయాలలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం ఒక మైలురాయి వంటిదని పేర్కొన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలు విద్యాపరంగా, ప్రవర్తనా పరంగా ఏ స్థాయిలో ఉన్నారో మరియు సమాజ అంశాల పట్ల ఎలాంటి అవగాహన కలిగి ఉన్నారో తెలుసుకోవడంతో పాటు, అర్థం చేసుకోవడానికి ఇటువంటి సమావేశాలు ఉపయోగపడతాయన్నారు. సమాజ భాగస్వామ్యం ఉన్నప్పుడే ఏ రంగమైనా అభివృద్ధి చెందుతుందని, బలంగా విశ్వసించే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర విద్యాభివృద్ధిలో కూడా సమాజం కీలక భాగస్వామి కావాలన్నదే వారి ప్రధాన ఆకాంక్ష అని అన్నారు. మంచి సమాజం రూపొందాలంటే మంచి విద్యా వ్యవస్థ ద్వారానే సాధ్యమవుతుందని ఆమె చెప్పారు.

గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థుల్లో సజనాత్మకతను, నాయకత్వ లక్షణాలను పెంపొందించడం, సామాజిక బాధ్యతను అలవాటు చేయడం, స్ఫూర్తిని నింపడం, వారిలోని సాంస్కృతిక ప్రతిభను వెలికి తీసేవిధంగా ఈ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాజకీయాలకు దూరంగా పాఠశాలకు దగ్గరగా విద్యావ్యవస్థను తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి పట్టణ అధ్యక్షులు దామర్ల రాజు, మంగళగిరి పట్టణ ఉపాధ్యక్షులు గోవాడ దుర్గారావు, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గుత్తికొండ ధనుంజయరావు, రాష్ట్ర సాధికార సమితి సభ్యులు అన్నం నాగబాబు, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు కారంపూడి అంకమ్మరావు, సీనియర్ నాయకులు మునగాల విఠల్, స్కూల్ విద్యాకమిటీ చైర్మన్ వంగర హనుమాన్, బిట్రా నాగరాజు, వంగర సదా, హనుమోలు శ్రీను, చరమేకల గంగాధర్, జొన్నాదుల రామాంజనేయులు ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

**సీకే ఉన్నత పాఠశాలలో...**

సీకే హై స్కూల్ ఆవరణ లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య మాట్లాడుతూ విద్యార్థుల ప్రయోజనాలకోసం ఉపాధ్యాయులు, ఉపాధ్యాయుల నుండి ఎలాంటి సహకారం కోరుకుంటున్నారో పరస్పరం తెలుసుకునేందుకు ఒక మంచి వేదిక అని అన్నారు. పేదరికం లేని సమాజ నిర్మాణమే ధ్యేయంగా, ఈ మేరకు విద్యారంగంలో వస్తున్న అనేక సంస్కరణలను పరిశీలించిన ప్రభుత్వం తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాల మధ్య సంబంధాలు బలపరచడం ద్వారా మన ప్రభుత్వ పాఠశాలలను మరింత అభివృద్ధి చేసి రాబోవు 2047 సంవత్సరాంతానికి వికసిత ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దాలని సంకల్పించారు.

# మిరప పంటలో సమగ్ర సస్యరక్షణ పై రైతులకు శిక్షణ కార్యక్రమం

పిడుగురాళ్ల డిసెంబర్ -7, మేజర్ న్యూస్‌బీ-1 మండల పరిధిలోని గుత్తికొండ గ్రామంలో ఉద్యాన శాఖ వారు సెంట్రల్ ఆఫ్ ఎక్స్లెన్స్ గుండ్లపల్లి తరపున రైతులకు మిర్చి పంటపై సమగ్ర పోషక మరియు సస్యరక్షణ పద్ధతులపై శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగినది.

ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి కార్యాలయం నుండి టెక్నికల్ ఉద్యాన అధికారి అశోక్ రెడ్డి మరియు ఉద్యాన పరిశోధన స్థానం లాంఫారం గుంటూరు శాస్త్రవేత్త శ్రీమతి అంబటి రజని గారు మరియు ఉద్యాన అధికారి పిడుగురాళ్ల వై మోహన్, ,డిజిటల్ గ్రీన్ సంస్థ ప్రతినిధి శ్రీ మస్తాన్ వాల్యూ ఆయిల్ కంపెనీ ప్రతినిధి శ్రీ నవీన్ గ్రామ పెద్దలు, రైతు సోదరులు మరియు గ్రామ ఉద్యాన వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు. ఉద్యాన అధికారి అశోక్ రెడ్డి సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ గుండ్లపల్లి గురించి మరియు రైతులకు అందించుచున్న సేవలు మరియు ఉద్యాన పథకాలు గురించి వివరించారు. శాస్త్రవేత్త శ్రీమతి అంబటి రజని మిరప పంటలో తీసుకోవలసిన సమగ్ర పోషక యాజమాన్య పద్ధతులు మరియు సస్యరక్షణ పద్ధతులు గురించి వివరించారు.

వాల్యూ ఆయిల్ కంపెనీ జిల్లా కోఆర్డినేటర్ నవీన్ గారు మాట్లాడుతూ ఆయిల్ పామ్ సాగు గురించి దాని ప్రాముఖ్యత గురించి... మరియు మార్కెట్ గురించి చెప్పడం జరిగింది.ఆయిల్ పామ్ మొక్కలను ఉచితంగా రైతులకు అందచేస్తామని చెప్పడం జరిగింది.ఆయిల్ పామ్ వేసే రైతులు వారి పేర్లు రైతు సేవ కేంద్రంలో నమోదుచేసుకోవాలి అని తెలియచేయడం జరిగింది

### మిరప పంటలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు

### తామర పురుగు నష్టపరిచే విధానము :

తల్లి, పిల్ల పురుగులు ఆకు ఆడుగు భాగాన గుంపులుగా చేరి రసం పీల్చి నష్టాన్ని కలుగుచేస్తాయి. ౖ దీని వల్ల ఆకులపై బొబ్బలు ఏర్పడి ఆకు అంచులు పైకి ముడుచుకు పోతాయి.

ఉధృతి ఎక్కువగా ఉన్నప్పుడు లేత ఆకులు ఎదగక, చిన్నవిగా అవటం, మొక్కలు గిడసబారటం, పూత రాలటం, పూత పిందెలుగా మారకపోవడమే కాకుండా, ఆకులు ఇటుక రంగులోకి మారతాయి. సాధారణంగా ఆశించే తామర పురుగుల కన్నా భిన్నమైన తామర పురుగులు మిరప పూతలో 15 నుండి 20 వరకు వుండి పూతలోని పుప్పొడి మరియు ఆకులలోని రసమును పీల్చి నష్ట పరుస్తున్నాయి.

### నివారణ చర్యలు :

సామూహికంగా నీలి మరియు పసుపు రంగు అట్టలను పొలంలో అక్కడక్కడా అమర్చి పురుగు ఉధృతిని గమనించాలి.

ఆ పొలములో అక్కడక్కడా ప్రొద్దు తిరుగుడు మొక్కలను ఎర పంటగా




వేసుకోవాలి. అజాడిరక్టిన్ 10,000 పిపియం 2.మి.లీ. మరియు 0.5 గ్రా. సర్ఫ్ లేదా ట్రైటాన్ 100% ను లీటర్ నీటికి చొప్పున కలిపి పిచికారి చేయాలి.

జీవశిలీంద్రనాశినులైన బవేరియా బసియానా 5గ్రా. వర్టిసిలియమ్ లేకాని 5గ్రా. మరియు పంచగావ్య 30 మి.లీ.లను లీటరు నీటికి చొప్పున కలిపిన ద్రావణాన్ని పిచికారి చేయాలి.ఆ పురుగు ఉధృతి ఎక్కువగా ఉన్నప్పుడు వివిధ రకాలుగా పనిచేసే పురుగు మందులను ఎకరాకు మార్చి మార్చి వినియోగించుకోవాలి. ఫిప్రోనిల్ 80%ఔ+% 40 నుండి 50 గ్రా. ఎకరాకు ఎసిటామిప్రిడ్ 20% ఎస్.పి. 40 నుండి 50గ్రా. ఎకరాకు సైయాంట్రానిలిప్రోల్ 240 మీ.లీ. ఎకరాకు ఇమిడా క్లోప్రిడ్ 40% ం ఫిప్రోనిల్ 40%%ఔ+% 40 నుండి 50 గ్రా. ఎకరాకు

### తెల్లనల్లి

ఈ పురుగుల ఉధృతి వాతావరణం చల్లగా ఉన్నపుడు అంటే ఆక్టోబరు నుండి డిసెంబరు వరకు ఎక్కువగా వుంటుంది. ఆకు అడుగుభాగాన చేరి రసాన్ని పీల్చడం వల్ల ఆకులు వెనుకకు ముడుచుకుపోయి తిరగబడిన పడవ ఆకారంలో కనిపిస్తాయి. మొక్కల ఆకులు గిడసబారి, కాడలు పొడవుగా సాగి పెళుసుగా మారి చివరకు రాలిపోతాయి.

నివారణ :

లి పురుగు ఉధృతి ఎక్కువగా వున్నప్పుడు వివిధ రకాలుగా పనిచేసే పురుగు మందులను మార్చి మార్చి వినియోగించుకోవాలి. అనీటిలో కరిగే గంధకం 3గ్రా. డైఫెన్ యురాన్ 1.25 గ్రా. స్పైరోమెసిఫెన్ 1మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి..

### తెల్లదోమ

నష్టపరిచే విధానము : వీటి పిల్ల పురుగులు గ్రుడ్ల నుండి వెలువడి ఆకుల మీద రసం పీల్చడానికి అనువుగా వున్న ప్రదేశం చూసుకొని అక్కడ స్థిరపడిపోయి రసాన్ని పీలుస్తాయి. ౖ దీని వలన మొక్కలు బలహీనపడి గిడసబారి పోతాయి. ఆకుముడత వైరస్ (జెమిని వైరస్) వ్యాప్తి చేయడానికి వాహకాలుగా పనిచేస్తాయి.

### నివారణ :

పసుపు రంగు అట్టలను పొలంలో అక్కడక్కడా అమర్చి పురుగు ఉధృతిని గమనించాలి.

### తెల్లదోమ ఆశించిన

పురుగు ఉధృతి ఎక్కువగా ఉన్నప్పుడు వివిధ రకాలుగా పనిచేసే పురుగు మందులను మార్చి మార్చి వినియోగించాలి. అజాడిరాక్టిన్ 10000 పి.పి.ఎం. 2మి.లీ లేదా 5% వేప గింజల కషాయాన్ని పిచికారి చేసుకోవాలి లేదా వీటిని ఇతర మొక్క పురుగు మందులతో కూడా కలిపి వినియోగించుకోవాలి.

ఎసిటామిప్రిడ్ 20% ఎస్.పి. 0.2 గ్రా., థయోమిథాక్సామ్ 25% డబ్ల్యూ. జి. 0.4గ్రా. స్పైరోమెసిఫెన్ 22.9% ఎస్.సి. 1 మి.లీ. ౖ డైఫెన్థాయురాన్ 50% డబ్ల్యూ.పి. 1.25 గ్రా. ఫైరిప్రోక్సిఫెన్ 10% ఇ.సి. 1 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి

### పేనుబంక నష్టపరిచే విధానము :

లి ఆకుల అడుగు భాగం, లేక కొమ్మలను ఆశించి రసం పీల్చడం వలన నీరసించి గిడసబారతాయి.

లి ఇవి తేనె వంటి పదార్థాన్ని విసర్జించడం వలన చీమలు చేరతాయి.

లి తేనె వంటి పదార్థంపై నల్లని శిలీంద్రం పెరగడం వల్ల ఆకులు మరియు కాయలు మసిబారి . కిరణజన్య సంయోగ క్రియకు అంతరాయము కలుగుతుంది.

### పేనుబంక ఆశించిన మొక్క లక్షణాలు.

అంతేకాకుండా ఈ పురుగులు రసం పీల్చడం ద్వారా కుకుంబర్ మొజాయిక్ అనే వైరస్ తెగులు వ్యాప్తికి దోహదపడతాయి.

### నివారణ :

ఈ పురుగు ఆశించిన మొక్కల భాగాలను గుర్తించి పీకి నాశనం చేయాలి. పురుగు ఉధృతి ఎక్కువగా వున్నప్పుడు పురుగు మందులను మార్చి మార్చి వినియోగించుకోవాలి. ఆక్సిడెమటాన్ మిథైల్ 25% ఇ.సి. 2మి.లీ ఎసిఫేట్ 1.50గ్రా. థయోమిథాక్సామ్ 25% డబ్ల్యూ. పి. 0.4 గ్రా ఇమిడాక్లోప్రిడ్ 17.8% ఎస్.ఎల్. 0.3 మి.లీ. ఎసిటామిప్రిడ్ 20% ఎస్.పి. 0.2 గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

అదేవిధంగా మిరప పంట వేసిన ప్రతి రైతు నీలిరంగు మరియు పసుపు రంగు జిగురు ఆటలను ఎకరానికి 20 చొప్పున తప్పనిసరిగా పెట్టాలని తెలియజేశారు.

---

## మూగ చింతలపాలెంలో
# పోలీసు అధికారుల పల్లెనిద్ర

బొల్లాపల్లి మేజర్ న్యూస్:మండలంలోని మూగచింతల పాలెం గ్రామంలో పోలీస్ అధికారులు పల్లె ముద్ర చేశారు.బొల్లాపల్లి ఎస్సై బాలకృష్ణ ,వినుకొండ రూరల్ సీఐ ప్రభాకర్ లు గ్రామంలో పల్లె నిద్ర కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది . కార్యక్రమంలో గ్రామంలో సమస్యల గురించి , ప్రస్తుతం జరుగుతున్న నేరాల గురించి, ఎటువంటి చర్యలు తీసుకోవాలి అనే విషయంతో పాటు, ఆక్సిడెంట్లు , సైబర్ క్రైమ్స్ , రాబోవు ఎలక్షన్స్ లో ఎటువంటి ప్రాబ్లం రాకుండా ఉండే



నిమిత్తము గ్రామస్తులు అందరికీ మీటింగ్ కండెక్ట్ చేయడం జరిగింది. అలాగే ఇక్కడ పంచాయతీ ఆఫీస్ లోనే ఇక్కడ నైట్ బస చేయడం జరుగుతుందనీ, సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందనీ సిఐ తెలిపారు.

# పాఠశాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి
## - మన్నవ మోహనకృష్ణ వెల్లడి



గుంటూరు, మేజర్ న్యూస్ గుంటూరు ఏటి అగ్రహారంలోని ఎస్ కే బి ఎం ప్రభుత్వ పాఠశాలలో తల్లిదండ్రులు - ఉపాధ్యాయుల మెగా సమావేశానికి ఆంధ్రప్రదేశ్ టెక్నాలజీ సర్వీసెస్ చైర్మన్ మన్నవ మోహనకృష్ణ శనివారం హాజరయ్యారు.. ఈ సందర్భంగా మన్నవ మోహన కృష్ణ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలల్లో పేరెంట్స్ మీటింగ్ ని నిర్వహించి తల్లిదండ్రులను భాగస్వామ్యం చేసేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ చేస్తున్న కృషి చేయటం సంతోషకరం.గత ప్రభుత్వం పాఠశాలల మౌలిక సదుపాయాలను కి వదిలేసి విద్యావ్యవస్థని నాశనం చేసిందన్నారు.ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి చంద్రబాబునాయుడు ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అనేక సంస్కరణలు ప్రవేశపెట్టిందన్నారు..( పాఠశాలల విద్యలో సాంకేతికతకు తగిన ప్రాధాన్యత లభించేలా తనవంతు కృషి చేస్తానని ఆంధ్రప్రదేశ్ టెక్నాలజీ సర్వీసెస్ చైర్మన్ మన్నవ మోహనకృష్ణ చెప్పారు. ఈ కార్యక్రమంలో గుంటూరు అర్బన్ ఏ ఎస్ పి హనుమంతు , నగరం పాలెం ఎస్ ఐ.రబ్బాని ఖాన్, పాఠశాల ప్రధానోపాధ్యాలు పాలపర్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచాన్ని మార్చే శక్తివంతమైన ఆయుధం విద్యనే!

**హైదరాబాద్ నల్సార్ యూనివర్సిటీ ఆఫ్ లా వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ శ్రీక్రిష్ణ దేవ రావ్**

**సమాజానికి తిరిగి ఇవ్వాలి : విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు ంత్తయ్య**

**ప్రపంచం ఎదురుచూస్తోంది : విజ్ఞాన్స్ విద్యాసంస్థల వైస్ చైర్మన్ లావు శ్రీకృష్ణదేవరాయలు**

**౦ విజ్ఞాన్స్ వర్సిటీలో ఘనంగా ఆన్‌లైన్ ఎడ్యుకేషన్ 2వ స్నాతకోత్సవం**

**౦ 860 మంది విద్యార్థులకు డిగ్రీలు అందజేత :**



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ప్రపంచాన్ని మార్చే శక్తివంతమైన ఆయుధం ఏదైనా ఉందంటే అది ఒక్క విద్యతోనే సాధ్యమని హైదరాబాద్‌లోని నల్సార్ యూనివర్సిటీ ఆఫ్ లా వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ శ్రీక్రిష్ణ దేవ రావ్ అన్నారు. గుంటూరు జిల్లా చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో ఆన్‌లైన్ లెర్నింగ్, ఓపెన్ అండ్ డిస్టెన్స్ లెర్నింగ్‌లో ఎంసీఏ, ఎంబీఏ పూర్తి చేసిన విద్యార్థులకు 2వ స్నాతకోత్సవాన్ని శనివారం వర్సిటీ ప్రాంగణంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన హైదరాబాద్‌లోని నల్సార్ యూనివర్సిటీ ఆఫ్ లా వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ శ్రీక్రిష్ణ దేవ రావ్ మాట్లాడుతూ దేశానికి నైపుణ్యమైన, జ్ఞానవంతమైన ప్రతిభను కలిగిన విద్యార్థులను అభివృద్ధి చేయడంలో విజ్ఞాన్స్ విశ్వవిద్యాలయం చేస్తున్న కృషి గర్వకారణమన్నారు. విద్య అనేది ఒక చిన్న జిజ్ఞాస లేదా లక్ష్యంతో మొదలై... జ్ఞానం, సామర్థ్యాల వంటి పెద్ద వృక్షంగా పెరుగుతుందన్నారు. డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం చెప్పినట్లుగా "జ్ఞానం సృజనకు దారి తీస్తుంది. సృజన ఆలోచనకు దారి తీస్తుంది. ఆలోచన జ్ఞానానికి దారి తీస్తుంది. జ్ఞానం నిన్ను గొప్ప వ్యక్తిగా మార్చుతుంది." అదే విధంగా మీరు జ్ఞానం, నైపుణ్యాలను ఉపయోగించి సమాజానికి సేవ చేయాలన్నారు. మహాత్మా గాంధీ మరియు స్వామి వివేకానంద వంటి మహనీయులు నైతికత, నిజాయితీ ప్రాముఖ్యతను నిరూపించారు. మీరు కూడా చేసే ప్రతీ పనిలో ఉన్నత నైతిక ప్రమాణాలను పాటించాలని పిలుపునిచ్చారు. మీ విజయాన్ని కేవలం వ్యక్తిగత సాధనలతో కాకుండా సమాజంపై మీ ప్రభావంతో కొలవాలన్నారు. మీ విద్యను ఉపయోగించి అవసరమున్న వారికి సహాయం చేయాలని విద్యార్థులను కోరారు. మీరు పొందిన డిగ్రీ జీవితంలో ఒక మైలురాయి మాత్రమేనని, కొత్త నైపుణ్యాలను నేర్చుకోవడానికి మీలో ఆసక్తి, ప్రేరణ నిరంతరం ఉండాలన్నారు. విజ్ఞాన్ విశ్వవిద్యాలయం మీకు అందించిన జ్ఞానం సమాజం మొత్తం అభివృద్ధికి ఉపయోగపడాలని ఆకాంక్షించారు.

## ౦ 860 మంది విద్యార్థులకు డిగ్రీలు అందజేత :

విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ మాట్లాడుతూ ఆన్‌లైన్ ఎడ్యుకేషన్ 2వ స్నాతకోత్సవం సందర్భంగా తమ యూనివర్సిటీ 860 (ఎంబీఏ%-%670, ఎంసీఏ%-%190) మంది విద్యార్థులకు డిగ్రీలు ప్రదానం చేసామని తెలిపారు. ప్రస్తుతం పాఠశాలలు, కళాశాలల్లో మాత్రమే విద్యను అభ్యసించాలనే అవసరం లేదని, 'ఎప్పుడైనా, ఎక్కడైనా, ఎవరికైనా' అనే ఆలోచనతో వచ్చిందే 'డిస్టెన్స్ మరియు ఆన్‌లైన్ ఎడ్యుకేషన్' విధానమన్నారు. ఇది మానవాళిని విప్లవాత్మకంగా ఎదగడానికి కారణమవుతోందన్నారు. నిపుణులు మాత్రమే సమాజానికి ప్రగతిని అందించగలరు. ఈ నేపథ్యంలో విజ్ఞాన్స్ యూనివర్సిటీ తీసుకున్న డిస్టెన్స్ మరియు ఆన్‌లైన్ ఎడ్యుకేషన్ ప్రారంభానికి సంబంధించిన కృషి నిజంగా అభినందనీయమన్నారు. డిస్టెన్స్ విద్యార్థులు తమ త్యాగాలు, క్రమశిక్షణ, నిరంతర పట్టుదల. ఆత్మవిశ్వాసంతో ఈ లక్ష్యాన్ని సాధించగలిగారన్నారు. అవసరాల నడుమ వారు తమ సమయాన్ని విద్య కోసం కేటాయించి ఉన్నతమైన వ్యక్తిత్వాన్ని ఆవిష్కరించారని కొనియాడారు. వారి అనుభవాలు, వారు పొందిన కొత్త జ్ఞానం జీవితాన్ని మెరుగుపరచడంలో ఉపకరిస్తాయన్నారు. ఇది 'ట్రాన్స్‌ఫర్ లెర్నింగ్' అనే భావనకు ఆధారంగా ఉంటుందన్నారు. మీరు సాధించిన విజయం మీ ఆత్మవిశ్వాసాన్ని, నిబద్ధతను ప్రతిబింబిస్తుందని.. ఎప్పుడూ మీ లక్ష్యాన్ని నమ్మి అది చేరే వరకు అవిశ్రాంతంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## సమాజానికి తిరిగి ఇవ్వాలి : విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య

విద్య ఒక ప్రత్యేకాధికారం మాత్రమే కాకుండా సమాజానికి తిరిగి ఇవ్వాల్సిన బాధ్యతను కలిగి ఉందనే విషయాన్ని విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య గుర్తుచేశారు. ఎంబీఏ చదవడం ఎప్పుడూ సులభం కాదు. అటువంటిది ఆన్‌లైన్‌లో ఎంబీఏను చేయడమంటే మరింత నిబద్ధతను కోరుతుందన్నారు. పనులు, కుటుంబం, వ్యక్తిగత జీవితం మధ్య కఠినమైన విద్యా ఆవశ్యకతలను సంతులనం చేయడం చిన్న విషయం కాదన్నారు. మీ కృషి మీకు కేవలం ఒక అర్హతనే కాకుండా మీ నైపుణ్యాలను మెరుగుపరచడం, మీ వృత్తిపరమైన దృష్టికోణాన్ని మలుపు తిప్పడం జరుగుతుందన్నారు. ఈ డిగ్రీ మీకు కొత్త అవకాశాలను తెరవడం, నాయకత్వ భూమికలను చేపట్టడానికి శక్తినిచ్చే సాధనంగా ఉపయోగపడుతుందన్నారు. వ్యాపార ప్రపంచం టెక్నాలజీ, స్థిరత్వం, ఆవిష్కరణల ద్వారా ఎన్నడూ లేని వేగంతో అభివృద్ధి చెందుతోందన్నారు. అదేవిధంగా మీరందరూ స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలకు తోడ్పడటం ద్వారా సమాజానికి మేలు చేయడం పట్ల దృష్టి కేంద్రీకరించాలని పిలుపునిచ్చారు. ఈ ప్రయాణంలో మీకు మద్దతు అందించిన మీ కుటుంబసభ్యులకు, ఉపాధ్యాయులు, స్నేహితులకు కృతజ్ఞతలు తెలపాలన్నారు.

## ప్రపంచం ఎదురుచూస్తోంది : విజ్ఞాన్స్ విద్యాసంస్థల వైస్ చైర్మన్ లావు శ్రీకృష్ణదేవరాయలు

జీవితంలో సవాళ్లు వస్తాయి... కానీ వాటిని అవకాశాలుగా చూడండి. నైతిక విలువలతో ముందుకు సాగండి. మీరు సృష్టించే మార్గం కోసం ప్రపంచం ఎదురుచూస్తోంది. మీ నడతతో దాన్ని కొత్త పుంతలు తొక్కించండని విజ్ఞాన్స్ విద్యాసంస్థల వైస్ చైర్మన్ లావు శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. వ్యక్తిగత జీవితంలో వివధ రకాల బాధ్యతలు, ప్రతికూలతలను ఎదుర్కొంటూనే ఆన్‌లైన్‌లో డిగ్రీ కోర్సును పూర్తి చేయడంలో మీరు చూపిన అచంచలమైన నిర్ణయం మరియు కట్టుబాటుకు అభినందనలు తెలియజేశారు. ఈ ప్రయాణంలో మీరు కేవలం మీ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవడం మాత్రమే కాకుండా ఎప్పటికప్పుడు మారుతూ ఉండే ప్రపంచంలో నాయకులుగా ఎదగడానికి అవసరమైన మనోధైర్యాన్ని మరియు స్వభావాన్ని కూడా అభివృద్ధి చేసుకున్నారని కొనియాడారు. విద్య అనేది కేవలం సూత్రాలను మాత్రమే కాకుండా మనుషులను అర్థం చేసుకోవడం, సవాళ్లను ఎదుర్కోవడం, సమాజానికి పరిష్కారాలను సృష్టించడం గురించి కూడా ఉంటుందన్నారు. మీరు ఎల్లప్పుడూ నీతి, నిజాయితీ, సమగ్రతలను పాటిస్తూ వ్యక్తిగత మరియు వృత్తిపరమైన జీవితంలో పైకి ఎదగాలని ఆకాంక్షించారు. విజయానికి డబ్బు వెంట పరుగెత్తడమే మంచిదంటూ ఒక సామాన్య భావన ఉంది. కానీ అది నిజానికి విరుద్ధమని, రతన్ టాటాయే ఈ విషయానికి గొప్ప ఉదాహరణని తెలియజేసారు. ఆయన సంపదను సమాజానికి అందజేస్తూనే తన సూత్రాలను ఎప్పుడూ తాకట్టు పెట్టలేదన్నారు. రతన్ టాటా కేవలం ప్రసిద్ధ పారిశ్రామికవేత్త మాత్రమే కాదని... అతని వినయం, మనోధైర్యం, లక్ష్యంతో నడిచే నాయకత్వానికి నిజమైన ప్రాతినిధ్యమన్నారు. టాటా స్టీల్‌లో చిన్న కార్మికుడిగా పని ప్రారంభించిన రతన్ టాటా, ప్రతిభను, కృషిని నమ్ముకుని ఉన్నత స్థానాలకు ఎదిగారన్నారు. టాటా గ్రూప్‌ను గ్లోబల్ పవర్‌హౌస్‌గా మార్చడంలో ఆయన తీసుకున్న నిర్ణయాలు, మన దేశానికి గర్వకారణమని పేర్కొన్నారు. ఆర్థిక విజయాలను దాటి, ఆయన సామాజిక సేవకు చూపిన నిబద్ధత ప్రత్యేకమని కొనియాడారు. తక్కువ ధరల్లో రవాణా కోసం టాటా నానో, శుభ్రమైన త్రాగునీటికి టాటా స్వచ్, విద్య, ఆరోగ్యం, విపత్తుల సహాయం వంటి రంగాల్లో ఆయన చేసిన దాతృత్వం అసమానమైనవని కొనియాడారు. ప్రియమైన పట్టభద్రులారా.... మీరు ఇప్పుడు వృత్తి ప్రపంచంలోకి అడుగుపెట్టబోతున్నారు. రతన్ టాటా గారి నుండి స్ఫూర్తి పొందండి. మీ డిగ్రీ ఒక అర్హత మాత్రమే కాదు. ఇది ఒక బాధ్యత. మీ విశ్లేషణాత్మక నైపుణ్యాలు, వ్యూహాత్మక ఆలోచన మరియు సృజనాత్మకతను ఉపయోగించి సమాజంపై మంచి ప్రభావం చూపండి. మీ నిర్ణయాలకు కరుణ మరియు సమగ్రత మార్గదర్శకంగా ఉండాలని పిలుపునిచ్చారు.

## - అంబరాన్నింటిన సంబరం

డిగ్రీలు చేతబట్టుకున్న వేళ విద్యార్థుల సంబరం అంబరాన్ని అంటింది. కేరింతలతో వర్సిటీ ప్రాంగణమంతా హోరెత్తిపోయింది. విద్యార్థులందరూ గుర్తుగా సెల్ఫీలు దిగారు. దేశాభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని ప్రతిన బూనారు. విద్యార్థులంతా తలపాగా, కండువా వేసుకుని అచ్చతెలుగు సంప్రదాయాన్ని ప్రదర్శించారు. సంస్కృతీ సంప్రదాయాలు ప్రతిబింబిస్తూనే సాంకేతిక విద్యా సర్టిఫికెట్లను పొందారు.

కార్యక్రమంలో హైదరాబాద్‌లోని నల్సార్ యూనివర్సిటీ ఆఫ్ లా వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ శ్రీక్రిష్ణ దేవ రావ్, విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వైస్ చైర్మన్ లావు శ్రీకృష్ణదేవరాయలు, వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ , రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, బోర్డు ఆఫ్ మేనేజిమెంట్ సభ్యులు, ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు, అకడమిక్ కౌన్సిల్, ఆయా విభాగాల డీన్లు, సీడీఓఈ డైరక్టర్లు, స్నాతకోత్సవ కన్వీనర్లు, అధిపతులు, సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.